# బదలా మొదలైతే మార్కెట్ మెరుగౌతుంది!

1995 సంవత్సరం షేర్ మార్కెట్‌ను చాలా ఇబ్బంది పెట్టింది; నష్ట పరిచింది. బొంబాయి సెన్సెక్స్ ఈ ఏడాదిలో దాదాపు వెయ్యి పాయింట్లు పతనమైంది. షేర్ల ధరలు 30 నుంచి 50 శాతం వరకు పడి పోయాయి. డబ్బు పోవడమే కాక, మార్కెట్ పట్లనే విశ్వాసం తరిగి పోయే పరిస్థితు లేర్పడినాయి 1995 లో! స్కాం సమయం కంటే అధమంగా వ్యాపార పరిమాణం పడిపోయింది.

కొత్త సంవత్సరం బాగా వుంటుందని ఆశ పడవచ్చు. రేపు జనవరి 15 నుంచి బదలా విధానం మొదలౌ తున్నది. బొంబాయి స్టాక్ ఎక్ఛేంజిలో దీనివల్ల పెద్ద కంపెనీల షేర్లు బాగా ట్రేడ్ అవుతాయి. వాటి ధరల పతనం ఆగే అవకాశం వుంది. అయితే బ్రోకర్లు ఈ విధానాన్ని తమ అక్రమార్జనకు దుర్వినియోగం చేస్తే మాత్రం మళ్లీ పాత కథే పునరావృతమయ్యే ప్రమాదమూ వుంది. మోసం, రిగ్గింగ్‌లకు దూరంగా వుండి, సెటిల్‌మెంట్ సమయానికి సక్రమంగా డబ్బు చెల్లిస్తే బదలా విధానం వల్ల మార్కెట్‌లో చాలా మెరుగైన పరిస్థితులు ఏర్పడతాయి. మార్కెట్‌లో నిజమైన ర్యాలీ మొదలైతే అప్పుడు జరుగుతున్న పనికి మాలిన పేర్ల స్పెక్యులేషన్ దానంతట అది మాయ మౌతుంది. రూపాయి కూడా విలువ చేయని చెత్త షేర్లను రు. 20 నుంచి రు 60 ల వరకు కృత్రిమంగా పెంచి ఇన్వెస్టర్లను ముంచి వేసే దగా కోరులు చాలా మంది వున్నారు.

96 సంవత్సరంలో మార్కెట్ ఇండెక్స్ కనీస స్థాయికి చేరిన దగ్గర నుంచి కొనుగోలు రద్దీ పెరిగే అవకాశం

**షేర్ లోకం**

**డాక్టర్ ఎ. దుర్గా ప్రసాద్**

వుంది. అయితే ఏది కనీస స్థాయి అన్న ప్రశ్నకు సమాధానం ఇప్పుడే చెప్పలేము. అది 2800 పాయింట్లు కావచ్చు లేదా 2500 కావచ్చు. ఈ ఏడాది ఇన్వెస్టిమెంట్ ప్రాతి పదికన షేర్ల ట్రేడ్ జరిపితే ఎవరికి నష్టం రాదు. విదేశీ సంస్థలు కూడా కొనుగోళ్లు చేసే అవకాశం వుంది కాబట్టి, ఇన్వెస్ట్‌మెంట్ షేర్లను కనీసం ఏడాది పాటు వుంచి, అమ్ముకొంటే లాభాలు వస్తాయి. విదేశీ సంస్థల కొనుగోళ్లు జూన్ నెల నుంచి ప్రారంభం కావచ్చు. అప్పటికి పార్లమెంట్ ఎన్నికలు జరిగి పోతాయి. ఈ ఏడాది ప్రైమరీ మార్కెట్‌లో కూడా నిధుల సమీకరణకు చాలా కంపెనీలు గామక్‌వి వున్నాయి. బ్యాంకులు, పబ్లిక్ సెక్టార్ కంపెనీలు సైతం పెద్ద పెద్ద మొత్తాలలో షేర్లు, డిబెంచర్లు విడుదల చేయనున్నాయి. ప్రైమరీ మార్కెట్ విషయంలోనూ ఇన్వెస్టర్లు జాగ్రత్తగా వుండాలి. మోసపూరితమైన ప్రచారాలతో పలు కంపెనీలు ఇన్వెస్టర్లను బుట్టలో వేయడానికి ప్రయత్నిస్తున్నాయి.

ఈ ఏడాదిలో మార్కెట్ ఎదుర్కొబోయే ప్రధాన సమస్య - రాజకీయ అనిశ్చిత స్థితి. హంగ్ పార్లమెంట్ ఏర్పడితే మార్కెట్‌లో గందర గోళం తప్పదు. ఆర్థిక రంగానికి సంబంధించి కూడా చాలా సమస్యలు పరిష్కారం కావలసి వుంది. ఆర్థిక సంస్థలు, బ్యాంకులు ఎదుర్కొంటున్న నిధుల కొరత; ప్రజల సేవింగ్స్ నిధులు ఇతర రుణాలకు తరలి వెళ్లడం; ప్రభుత్వ మార్కెట్ రంగాలకు ప్రతిస్పందించి అప్పులిచ్చే వారు లేక పోవడం; ప్రభుత్వ రంగ బ్యాంకులలో డిపాజిట్లు తగ్గి ప్రైవేటు బ్యాంకులలో డిపాజిట్లు పెరగడం వంటి సమస్యలు పరిష్కారం కావలసి వుంది.

# నేషనల్ ఎక్ఛేంజిలో ట్రేడింగ్ మనకు మేలు!

1994 నవంబరులో ప్రారంభమైన నేషనల్ స్టాక్ ఎక్ఛేంజి ఈ పధ్నాలుగు నెలల స్వల్ప కాలంలోనే చాలా పకడ్బందీగా ట్రేడింగ్ కార్యక్రమాలు నిర్వహించే స్థాయిలో స్థిరపడింది. ఈ ఎక్ఛేంజి సెంటర్లు దేశంలో చాలా చోట్లకు విస్తరిస్తున్నాయి. విజయ వాడ, విశాఖ పట్నంలలో కూడా త్వరలో ఎన్ఎస్ఈ సెంటర్లు ప్రారంభం కానున్నాయి. వీరి ఆన్‌లైన్ ట్రేడింగ్ ఇన్వెస్టర్లకు చాలా సౌకర్య ప్రదం. ఇందులో బదలా విధానం వుండదు. ఫార్వర్డ్ ట్రేడింగ్ అనుమతించరు. స్క్రీన్ బేస్డ్ ట్రేడింగ్ వల్ల జాబర్స్ అనబడే మధ్య దళారీల ప్రమేయం వుండదు. బ్రోకరేజి తక్కువ. ఎన్ఎస్ఈకి సెలవలు కూడా తక్కువ కావడం విశేషం. సెటిల్‌మెంట్ గడువు కేవలం వారం రోజులు. ఎన్ఎస్ఈ ప్రాబల్యం పెరిగే కొద్ది 120 సంవత్సరాల చరిత్ర కల్గిన బొంబాయి స్టాక్ ఎక్ఛేంజియే ప్రాధాన్యత తగ్గి పోతుంది.

అప్పటి కిప్పటి పరిస్థితి చూస్తే మాత్రం బొంబాయి స్టాక్ ఎక్ఛేంజి పెద్దది. దానిలో 4 వేల వరకు కంపెనీలు ట్రేడ్ అవుతుంటే, ఎన్ఎస్ఈలో కేవలం 500 షేర్ల లావాదేవీలు మాత్రమే జరుగు తున్నాయి. షేర్ల సంఖ్య తక్కువైనప్పటికి వ్యాపార పరిమాణం మాత్రం బాగా వుంది. ఇంత డౌన్ ట్రెండ్‌లో కూడా జనవరి 2 తేది 320 కోట్ల వ్యాపారం జరిగింది. రిలయన్స్ గనుక బిఎస్ఈలో తన లావాదేవీ మానుకొంటే ఎన్ఎస్ఈ వ్యాపారం మరొక వంద కోట్ల వరకు పెరుగుతుంది.

రిలయన్స్‌ను చిక్కులలో పెట్టిన డూప్లికేట్ షేర్లు, దొంగ సర్టిఫికేట్ల వ్యాపారం ఎన్ఎస్ఈలో జరగలేదు.

ఎన్ఎస్ఈలో సెటిల్ మెంట్ గడువు వారం రోజులే కాబట్టి అమ్మిన 20 రోజుల లోపల ఇన్వెస్టర్లకు డబ్బు చేతికి అందుతుంది. అదే బిఎస్ఈలో మనం అమ్మిన షేర్ల తాలూకు డబ్బు చేతికి రావడానికి రెండు నెలల సమయం తీసుకొంటున్నది.

అన్ని రకాల అనుకూలతలు వున్నందువల్ల ఇన్వెస్టర్లు ఇప్పుడు ఎన్ఎస్ఈలో ట్రేడింగ్ జరిగే షేర్లకు సంబంధించిన లావా దేవీలను ఆ ఎక్ఛేంజిలోనే జరిపించు కోవడం మంచిది. బొంబాయి ఎక్ఛేంజి కంటే చాలా మెరుగైన సౌకర్యాలు లభిస్తాయి.


**పశువుల మందులు**

అన్ని ప్రముఖ కంపెనీల పశువుల మందులు మా వద్ద లభించును.

**వివేకా మెడికల్స్**

16/1295/3, పొగతోట, నెల్లూరు. ఫోన్: 27691



# ఉత్తరక్రియలు

మా తల్లి

## నూకలపాటి కృష్ణవేణమ్మగారు

28.12.95 తేది స్వర్గస్తులైనారు



వారి ఉత్తరక్రియలు

10.1.96 తేది రాత్రి నిలుపు

11.1.96 తేది ఉదయం ఎత్తురేవు

విడవలూరులోని మా స్వగృహమునందు జరుగును.

-నూకలపాటి బలరామరెడ్డి

## జిల్లావార్తలు

# కల్తీ కల్లుతో పేదల ప్రాణాలు హరీమంటున్నాయి!

బుచ్చిరెడ్డి పాళెం, సంగం మండలాల్లో కల్తీ కల్లు విక్రయాలు అధిక మయ్యాయి. ఫలితంగా ఎందరో నిర్భాగ్యులు తమ ధన, ప్రాణ, ఆరోగ్యాలు పోగొట్టు కొంటున్నారు. మద్యపాన నిషేధానికి పూర్వం కల్లులో కల్తీ తక్కువ స్థాయిలో జరిగేది. నిషేధం తరువాత మందు బాబులందరూ కల్లు వైపు మొగ్గు చూపడంతో కల్లు విక్రయాలు ఎక్కువయ్యాయి. ఈ అవకాశాన్ని కల్తీ కల్లు విక్రయ దారులు తమ స్వార్థానికి చక్కగా ఉపయోగించు కొంటున్నారు. కల్లులో మత్తు కలిగించే మాత్రలు, రుచి కోసం శాక్రిన్ వంటి పదార్థాలను కల్తీ

### బుచ్చిలో ఒక చావు - పలువురికి రహస్యంగా చికిత్స?

చేస్తున్నారు. కొన్ని సందర్భాలలో ఈ కల్తీ శృతి మించడంతో కల్లు త్రాగిన వారు ప్రాణాలు కోల్పోతున్నారు. కల్తీ కల్లు తాగిన కారణంగానే బుచ్చి మండలంలోని రామచంద్రా పురం గ్రామానికి చెందిన బండి లక్ష్మీ నరసయ్య డిశంబర్ 28 తేది ప్రాణాలు కోల్పోయారు. ఇతను అల్లూరు కాలువ వద్ద కల్తీ కల్లు త్రాగినట్లు తెలిసింది. ఈ సంఘటన జరిగిన రెండు, మూడు రోజుల తరువాత మండలంలో కల్తీ కల్లు త్రాగిన పలువురు అస్వస్థులై వివిధ హాస్పిటళ్లలో రహస్యంగా చికిత్స పొందినట్లు తెలిసింది. మద్యపాన నిషేధానికి ముందు బుచ్చిరెడ్డి పాళెంలో ఎక్సైజ్ స్టేషన్ వుండేది. అప్పుడు పని చేస్తుండిన ఎస్.ఐ.పాపారుగా డ్యూటీ చేయడం వల్ల కల్తీ కల్లు జాడ కనపడేది కాదు. కానీ ఇటీవల ఈ స్టేషన్‌ను కోవూరు సర్కిల్‌లో విలీనం చేశారు. దీనివల్ల కల్లు విక్రయ దారుల పై తనిఖీలు లేక పోవడం, కల్లుకు పెరుగుతున్న గిరాకీతో కల్తీ కల్లు విక్రయాలు ఎక్కువయ్యాయి. కోవూరు సర్కిల్ స్టేషన్ అధికారులు నెలనెలా మామూళ్లు తీసుకొని పూరకుండి పోతుండడంతో కల్తీ కల్లు విక్రయం జోరందు కొన్నది. జిల్లా వున్నతాధి కార్లు కల్తీ కల్లు విషయమై కాసింత శ్రద్ధ వహిస్తే, ఈ మహమ్మారి బారిన పడే ప్రమాదం నుంచి కొందరు దౌర్భాగ్యులనైనా కాపాడిన వారవుతారు.

### గూడూరు ఆర్.ఐ. తీరేవేరు

గూడూరు మండల రెవిన్యూ కార్యాలయంలో పని చేస్తున్న రెవిన్యూ ఇన్స్‌పెక్టర్ ఎమ్మార్వో కార్యాలయాన్ని తన గుప్పెట బంధించేశాడని అలజడిగా వుంది. ఆర్‌ఐ ఆజ్ఞ లేనిది ఎమ్మార్వో కార్యాలయంలో ఏ పనీ జరగదు; చివరికి ఎమ్మార్వో కూడా ఆర్.ఐ. ఆజ్ఞానుసారామే నడచు కోవల్సిన దుస్థితి ఏర్పడి వుందంటున్నారు. ఆర్‌ఐ నిర్ణయించిన రేటు చెల్లించేసి, ఆయన దర్శనం చేసుకొంటే ఆఘ మేఘాల పై పని అయి పోతుందట. మండలంలోని రేషన్ షాపుల వారు నెల నెలా షాపుకు 250 రూపాయల లెక్కన ఆర్‌ఐ గారికి మామూళ్లు చెల్లిస్తున్నారు. మధ్యలో ఏదైనా స్పెషల్ హుకుం జారీ చేస్తే సరుకులు, అదనపు ముడుపులు చెల్లించాలట ఈ బహిరంగ దోపిడీ విషయమై ఎవరైనా ప్రశ్నిస్తే, నన్ను ఏం చేయమంటారు? నెల్లూరు నుంచివచ్చే కలెక్టర్లు, ఇతర అధికారుల విడిది మర్యాదలు చూడాలంటే నేనే ఖర్చు చేయాలి. ఆ డబ్బులు ఎక్కడ నుంచి వస్తాయని ఎదురు ప్రశ్నిస్తున్నట్లు తెలిసింది. ఆర్‌డిఓ గారూ, ఒక చూపు చూడండి.

### బాకీ కట్టకుండా స్టేకు ప్రయత్నిస్తున్న ఎమ్మెల్యే!

రికో విద్యుత్ బిల్లు చెల్లింపు విషయమై ఆత్మకూరు మాజీ ఎమ్మెల్యే డాక్టర్ సుందర రామిరెడ్డి గారు హైకోర్టును ఆశ్రయించ బోతున్నారు. లక్షా 15 వేల రూపాయల విద్యుత్ బాకీలు వెంటనే కట్టమని ఆయన కిటీసల రికో అధికారులు నోటీసు జారీ చేసారు. లేకుంటే విద్యుత్ సరఫరాను నిలిపి వేస్తామని కూడా రికో ఎం.డి. సుబ్రహ్మణ్యం ధైర్యంగా పత్రికల వారికి చెప్పారు. ఈ విషయమై హైకోర్టులో కేసు వేయాలంటే విద్యుత్ బోర్డుకు కనీసం 5 లక్షలు బాకీ వుండాలని, జిల్లా వినియోగ దారుల ఫోరంలో అయితే కట్టాల్సిన బాకీలో సగం కట్టిన తరువాతనే కేసు

కొరవ 11 పేజీలో

# పెంచలకోన విఐపి సేవ!

కొత్త సంవత్సరం ప్రారంభం రోజు భగవంతుని సందర్శన కోసం పెంచల కోన వెళ్లిన భక్తులకు తీవ్ర నిరాశ ఎదురైంది. విఐపి. భక్తులకు మినహా సామాన్యులకు భగవంతుని దర్శనం లభించ కుండా ఆలయ నిర్వహణా ధికారులు కట్టు దిట్టమైన చర్యలు తీసుకున్నారు. అతి ముఖ్యమైన వ్యక్తులు భగవంతుని సందర్శనలో వున్నారని చెప్పి, క్యూలలో గంటల పర్యంతం నిలబడిన భక్తులకు దేవుడిని కనపడ కుండా చేసారు. వేల సంఖ్యలో తరలి వచ్చిన భక్తులకు కనీస వసతులు కల్పించడంలోనూ అధికారులు పూర్తిగా విఫల మయ్యారు. కనీసం మంచి నీటి వసతి కూడా ఏర్పాటు చేయక పోవడంతో నీటికై ప్రజలు అల్లాడి పోయారు. బస చేసే సత్రాలను ప్రముఖులకు మాత్రమే కేటాయించారు. మరెప్పుడూ భక్తులు రారేమోనని ప్రత్యేకంగా దర్శనం టిక్కెట్ రేటు పెట్టి భక్తుల జేబులు ఊడ్చి పారేశారు. హారతి ఇచ్చే పూజారులు కూడా పళ్లెంలో నోటు పడితే తప్ప భక్తులకు శఠగోపం పెట్టే పని పెట్టుకోలేదు. పాద రక్షల కాపలా ఫీజు గా రెండు రూపాయలు పెట్టి భక్తులు ముక్కు పిండి మరీ వసూలు చేసారు. ఇవన్నీ దేవుడి ఖాతాలో జమ అవుతాయో లేదో ఆ నరసింహునికే ఎరుక. గుంటా, మిట్టల పెంచలకోన రోడ్డు మీద వళ్లు హూనం చేసుకొని దైవ దర్శనార్థం వెళ్లిన భక్తులు చింతా క్రాంత హృదయులై తిరిగి రావల్సి వచ్చింది.



జననం: 26.6.1905

## ఉత్తరక్రియలు

మా తండ్రి

### అత్తివరపు వరదారెడ్డి గారు

మాదరాజగూడూరు

29.12.95 తేది శుక్రవారం స్వర్గస్తులైనారు. వారి ఆత్మశాంతికై భగవంతుని ప్రార్థిస్తూ శ్రద్ధాంజలి ఘటిస్తున్నాము. వారి ఉత్తరక్రియలు

| | | |
|---|---|---|
| 9.1.96 తేది | మంగళవారం | నిలుపు |
| 10.1.96 తేది | బుధవారం | ఎత్తురేవు |

మాదరాజగూడూరులోని మా స్వగృహమున జరుగును.

బంధుమిత్రులు తెలియగోరుతాము.

**సాయినాథ్‌రెడ్డి - హరినాథ‌రెడ్డి - వెంకటేశ్వర‌రెడ్డి**

కోడళ్ళు: పద్మ - లాలస - ప్రసూన

కుమార్తెలు - అల్లుళ్లు: సిద్ధారెడ్డి సుగుణ - వెంకట్రామరెడ్డి

తక్కెవరపు హైమావతి - బలరామరెడ్డి

వంగల్లు శ్రీనివాసులురెడ్డి - వాణి

మనుమలు - మనుమరాళ్లు: రంగారెడ్డి - కవిత; సునీత - సహన; రేఖ - సురేంద్ర; కమల - దినేష్; షీలా - శివకుమార్; సీతారామ్ - అనిత; రామచంద్ర - సుజల; నీనా - అనిల్; శివస్నేహల్, రాథీర్, నితిన్

మునిమనమళ్లు - మనుమరాండ్రు

మందులేని మహిమ

# కొత్త సంవత్సరం కళ చాలా తగ్గింది!

వేదావలం, చిట్టేటి రమణారెడ్డి, నల్లపరెడ్డి ప్రసన్న కుమార్ రెడ్డి తదితరులు పాల్గొని ప్రసంగిస్తారు. పాయంత్రం వ్యవసాయంలోని మెళకువలను వరి పరిశోధనా క్షేత్రం డైరెక్టర్ వి. రాఘవ రెడ్డి వివరిస్తారని సంఘం అధ్యక్షులు బక్కా రంగారెడ్డి తెలియ జేస్తున్నారు.

### కళ తగ్గిన కొత్త సంవత్సరం!

న్యూ ఇయర్ నిస్సారంగా ప్రవేశించింది సారి! కేరింతలు లేవు. కవ్వింపులు లేవు. ఆగం లేదు, అగడాలూ లేవు! అర్ధరాత్రి పన్నెండు గంటలకు వళ్లు మరచి చిందు లేసే సాంప్రదాయం పోయి, బుద్ధిగా భక్తితో దేముళ్లకు సాగిల పడి మ్రొక్కడం తోనే; ఇళ్లలో టివిల ముందు కూర్చునే కాలం గడిపేశారు జనం. ఎక్కడా మందు దొరకక పోతే ఏమి చేస్తారు మరి? ఎక్సైజ్ ఘనతో, పోలీస్ పహారానో కారణం తెలియదు కాని, త్రాగు బోతుల నోళ్లకు సీళ్లు వేసేయడంతో రచ్చలు, రావిళ్లు లేకుండా హాందాగా, పెద్ద మనిషి చందంగా స్వాగతించారు కొత్త సంవత్సరాన్ని నెల్లూరీయులు. సరదా ప్రియులు మాత్రం కళ తగ్గిందని బాధపడు తున్నారు.

దివివల్లె కొత్త సంవత్సరం ప్రారంభం రోజు ఒక్క గొడవ కూడా జిల్లాలోని ఏ పోలీస్ స్టేషన్‌లోనూ నమోదు కాలేదని ఎస్పీ జె. పూర్ణ చంద్రరావు ఘనంగా ప్రకటించారు. నూతన సంవత్సరానికి తోడుగా వైకుంఠ ఏకాదశి పండుగ కూడా రావడంతో రంగ నాయకుల స్వామి, వేణుగోపాల స్వామి, రాజరాజేశ్వరి దేవస్థానాలు కిటకిట లాడాయి. టౌన్‌హాల్ విఘ్నయకుడు, సాయి మందిరం వద్ద అర్ధరాత్రి సమయంలో దేవుళ్ల కరుణా కటాక్షాల కోసం భక్తులు బారులు తీరారు. పలు సెంటర్లలో కొత్తవత్సరం ఘడియలు రాగానే బాణా సంచాల మోతలతో యువకులు, వీధుల్లో రచ్చ రావిళ్లు చేసు కొంటూ బయలు దేరారు. ఈ వ్యవహారం శృతి మించకుండా పోలీసులు మొబైల్ వ్యాన్లలో తిరుగుతూ పరిస్థితిని చక్కదిద్దారు. మహిళా మణులైతే ఓపిగ్గా ఇళ్ల ముందు అర్ధరాత్రి దాకా కూడా న్యూఇయర్‌కు స్వాగతం పలుకుతూ రంగ వల్లులు తీర్చి దిద్దుతూ కనిపించారు. టౌన్‌లోని పలు బట్టల షాపుల మధ్య పోటీ పెరిగి రిబేట్లు ప్రకటించడంతో ట్రంకురోడులోని

## నెల్లూరు సంగతులు

(4 పేజీ తరువాత)

షాపులలో, మరీ ముఖ్యంగా క్రొత్తగా పెట్టిన చందన షోరూంలో జాతర వాతావరణం కనిపించింది. పూల దండలు, ఆపిల్ పండ్ల వ్యాపారాలు బహు జోరుగా సాగాయి. మందు మజాలేని కొత్త సంవత్సరం తమకు వద్దంటూ టౌన్‌కు సంబంధించిన 500 మందికి పైగా మందు ప్రియులు మద్రాసుకు మరలడంతో 31 తేది ఉదయం పినాకిని ఎక్స్‌ప్రెస్ కిటకిట లాడి పోయింది.

### 92 లక్షల నిధులతో శ్రమదానం పనులు

జిల్లాలోని 40 మండలాల్లో 92,20,075 రూపాయలను శ్రమదానం ద్వారా చేపట్టే పనుల కోసం వ్యయ పరుస్తున్నారు. ఈ పనులు జనవరి 7 తేది వరకు జరుగుతాయి. ఆత్మకూరు మండలంలో 34 గ్రామాలలో శ్రమదానం పనులకు 8 లక్షల పదిహేను వేల రూపాయలు, వరికుంట పాడు మండలంలోని 23 గ్రామాల్లో 7 లక్షల రూపాయలు, అనంత సాగరం మండలంలోని 22 గ్రామాలకు గాను 5 లక్షల 55 వేల రూపాయలు వెచ్చిస్తున్నారు. జిల్లాలో వెనుకబడిన మండలమే కాక, సారా వ్యతిరేక ఉద్యమంలో పేరు ప్రఖ్యాతులు గాంచిన కలిగిరిలో కేవలం 15 వేల రూపాయలు మాత్రమే శ్రమదానానికి ఖర్చు పెడుతున్నారు.

డిఎస్‌ఒ హామీ

# గ్యాస్ సిలిండరు ఇళ్ల వద్దే ఇస్తాం!

నెల్లూరు టౌన్‌లో వున్న ఆరు గ్యాస్ ఏజెన్సీల ద్వారా 55 వేల సిలిండర్లు పంపిణీ చేస్తున్నట్లు డి.ఎస్.ఒ. భరత్ రెడ్డి చెప్పారు. టౌన్‌లో గ్యాస్ సిలిండర్ల సరఫరా పై ఇటీవల రేగిన రగడ విషయమై వివరణ ఇచ్చేందుకు డిఎస్ఒ 30 తేది విలేకరుల సమావేశం ఏర్పాటు చేశారు. బుక్ చేసిన సిలిండర్ల హోమ్ డెలివరీకి గతంలో ఒక్కరికే కాంట్రాక్టు ఇవ్వడం వల్ల వినియోగ దారులకు సరఫరా చేయడంలో జాప్యం జరిగినట్లు ఒప్పుకొన్నారు. ఈ పరిస్థితిని నివారించేందుకు హోం డెలివరీ కాంట్రాక్టులను ఇద్దరికి ఇచ్చినట్లు వివరించారు. దీనివల్ల బుక్ చేసుకొన్న పది రోజుల్లో వినియోగ దారులకు సిలిండర్లు ఇళ్లకే వచ్చేస్తా యన్నారాయన. అయ్యప్ప గుడి వద్ద వుండే గోడౌన్ నుంచి సిలిండర్లను బాలాజీ నగర్ 18 వ అడ్డ రోడ్డు, పప్పుల వీధిలోని ఎన్‌సిసి స్టోర్ వద్ద ఏర్పాటు చేసే బుకింగ్ పాయింట్ల వద్దకు చేరుస్తారు. అక్కడి నుండి హోం డెలివరీ చేస్తారు. హోం డెలివరీకి టౌన్‌ను రెండు భాగాలు చేశారు. మొదటి జోన్‌లో రంగనాయకుల పేట, లక్ష్మీపురం, పప్పుల వీధి, నవాబు పేట, ఉస్మాన్ సాహెబ్ పేట, జేమ్స్ గార్డన్, వెంకట రామాపురం, శ్రీనివాస అగ్రహారం, సుబేదారు పేట, మైపాడు గేట్, సంతపేట, కపాడి పాళెం ప్రాంతాలు వస్తాయని చెప్పారు. వీరందరూ పప్పుల వీధిలోని ఎన్‌సిసి స్టోర్ వద్ద నుంచి సిలిండర్లు పొందవచ్చు. రెండవ జోన్‌లోని బాలాజీ నగర్, లక్ష్మి నగర్, సరస్వతి నగర్, రామలింగా పురం, హరనాథ పురం, రామ్మూర్తి నగర్, కె.కె. నగర్, ఎన్టీఆర్ నగర్, ముత్తుకూరు రోడ్డు ప్రాంతాల్లోని వారికి బాలాజీ నగర్ స్టాక్ పాయింట్ నుంచి సరఫరా చేస్తారు. రెండు స్టాక్ పాయింట్ల ద్వారా 600 సిలిండర్లు సరఫరా చేస్తారట. చూద్దాం, డిఎస్ఒ మాటలు ఎంత వరకు అమలౌతాయో?

తరువాత 11 పేజీలో

**జమీన్‌రైతు**
సంవత్సర చందా రూ. 100/-
అర్ధ సంవత్సరం చందా రూ. 50/-
విడిప్రతి రూ. 2/-



మన్నె రామిరెడ్డి గారు

# ఉత్తరక్రియలు

## మన్నె రామిరెడ్డి గారు

31.12.1995 తేది ఆదివారం స్వర్గస్తులైనారు
వారి పవిత్రాత్మకు శ్రద్ధాంజలి ఘటిస్తున్నాము

### ఉత్తర క్రియలు

9.1.96 తేది మంగళవారం శిలాప్రతిష్ట
10.1.96 తేది బుధవారం పెద్దకర్మ

నెల్లూరు రామలింగాపురంలోని (మమతా నర్సింగ్ హోమ్ దగ్గర) మాస్వగృహమున జరుగును. బంధుమిత్రులు తెలియగోరుతాము.

మన్నె కృష్ణవేణమ్మ - భార్య

కుమారులు - కోడళ్లు
మన్నె మధుసూదన రెడ్డి - పుష్పమ్మ
(Lecturer - V.R. College)
మన్నె శ్రీధర్ రెడ్డి - పద్మావతమ్మ

కుమార్తెలు - అల్లుళ్లు
కోట ఇందిరమ్మ -
మన్నెమాల శైలజమ్మ-చంద్రశేఖర రెడ్డి

మనుమలు, మనుమరాండ్రు



పెళ్ళి సందడి చిత్రంలో శ్రీకాంత్, దీప్తిభట్నాగర్

ఇంకేంది చిత్రసీమ బాగుపడేది?

# విడుదలైనవి 75 హిట్ చిత్రాలు 5!

1995 లో 75 స్ట్రెయిట్ చిత్రాలు, 62 డబ్బింగ్ చిత్రాలు తెలుగులో విడుదలయ్యాయి. సూపర్ హిట్ చిత్రం - "పెదరాయుడు". హిట్ అయినచిత్రాలు - "అల్లుడా - మజాకా, అమ్మాయి కాపురం, శుభ సంకల్పం, తాజ్ మహల్, గులాబి, ఒరేయ్ రిక్షా, అమ్మోరు, "అమ్మ దొంగా, ఘరానా అల్లుడు, ఆయనకిద్దరు, సిసింద్రీ, శుభమస్తు", ఫరవా లేదని పించుకున్న చిత్రాలు; "మాయా బజార్, చీమల దండు, వద్దు బావా తప్పు, క్రైమ్ ఇన్స్పెక్టర్, అమ్మ నా కోడలా, అమ్మ లేని పుట్టిల్లు" డబ్బింగ్ చిత్రాలలో "బొంబాయి, బాషా" చిత్రాలు హిట్స్ అయ్యాయి. అత్యధిక చిత్రాలలో పాల్గొన్న వారు ఆలీ 20; కృష్ణ 6; సుమన్ 6; నటుడుగా దాసరి నారాయణ రావు 6; ఆమని 11; సౌందర్య 10; బాబూ మోహన్ 33; కోట శ్రీనివాస రావు 30; వై.విజయ 17; దర్శకులు కోడి రామకృష్ణ 5; సాగర్ 5; రచయితలుగా పరుచూరి సోదరులు 6; ఎం.వి.ఎస్. హరనాథ రావు6. చిత్రాలకు పని చేశారు సంగీత దర్శకుల్లో కోటి 13; కీరవాణి 9; ఛాయాగ్రాహకుడు వి. శ్రీనివాస రెడ్డి 5; పాటల రచయిత సిరివెన్నెల సీతారామ శాస్త్రి 34; భువన చంద్ర 33; చిత్రాలకు పని చేశారు. కొందరు ఫైనాన్షియర్లు దెబ్బ తిన్నారు. అపజయం పొందిన చిత్రాలు ఎక్కువవడంతో పరిశ్రమ కోట్లాది రూపాయలు నష్ట పోయింది. టి.వి. ఛానల్స్ ప్రభావం వల్ల కలెక్షన్లు 30 శాతం పైగానే తగ్గాయి. ఎంత పెద్ద హీరో ఉన్నా, చిత్రంలో క్వాలిటీ తగ్గితే బాక్సాఫీసు వద్ద పల్టీ కొట్టక తప్పదని రుజువైంది. ముఖ్య మంత్రి ప్రకటించిన కొత్త రాయితీలు చెప్పుకోవడానికి ఆకర్షణీయంగా ఉన్నాయే గాని, 24 ప్రింట్ల లోపు చిత్రానికి 10 లక్షల సబ్సిడీ చెల్లించడం ఎంత వరకు సాధ్య మవుతుందన్న విషయం ప్రశ్నార్థకంగానే మిగిలి పోయింది. తెలుగు సినిమా రంగానికి 1996 లో నైనా మంచి రోజులొచ్చేనా?

రంగీలా వర్మ

రాంగోపాల్ వర్మ పేరు ఉత్తర

కొరవ 10 పేజీలో

సిల్క్‌స్మిత విశ్వాసం

## డ్యాన్సర్లెందరు వచ్చినా నాకు ఢోకాలేదు!

మద్రాసు కొట్టివాక్కంలో ఒక స్విమ్మింగ్ పూల్ వద్ద "మా ఆ ఆవిడ కలెక్టర్" షూటింగ్‌లో మధ్య తంబూరాతో కనిపించింది సిల్క్‌స్మిత. "1996 సంవత్సరం గురించి మీ అభిప్రాయం ఏమిటి?" అంటే "నా మటుకు నాకు 1995 బాగుంది. 1996 ఇంకా బాగుంటుంది. నాలాగా డాన్స్ చేసే వాళ్ళు ఎందరో వచ్చారు, పోయారు. నేనింకా ఇలాగే ఉన్నానంటే అది దైవ కృప. ప్రతి రోజూ విధిగా యోగాసనాలు చేసి నా శరీరాన్ని ట్రిమ్‌గా ఉంచు కుంటున్నాను. 1996 లో డాన్సర్‌గానే కాక చక్కని నటీమణిగా కూడా పేరు తెచ్చు కోవాలనుంది" అంది స్మిత.

## నాగార్జునతో సుస్మితాసేన్

"రక్షకన్" అనే తమిళ చిత్రాన్ని జెంటిల్‌మెన్ తమిళ చిత్ర నిర్మాత కుంజామోహన్ నిర్మిస్తున్నారు. ఇందులో నాగార్జున సరసన విశ్వసుందరి సుస్మితా సేన్ నాయిక.

ఆడవాళ్ల చిత్రమే అయినా ఆడవాళ్లకు అవమానకరం!

# అమ్మలేని పుట్టిల్లు

చిత్రసమీక్ష

గ్రిద్దలూరు గోపాలరావు

"అమ్మలేని పుట్టిల్లు" చిత్రానికి కథ అజయ్ కుమార్ వ్రాశారు. కన్నడ భాషా చిత్రం "తాయిల్లద తవరు" కథను కాస్త తారుమారు చేసి ఈ కథ వ్రాసినట్లుంది.

చంద్రయ్య (చంద్ర మోహన్), లక్ష్మి (సుధ) దంపతులకు గోపి (చిన్నా) కుమారుడుగా, జ్యోతి (ఊహ) కుమార్తె. లక్ష్మి ఒక ప్రమాదంలో మరణిస్తుంది. దానితో తల్లి బాధ్యతలు తను ధరించేందుకుగాను కూతురు జ్యోతి చదువు మానేసి ఇంటి పనులు చేపట్టుంది. ఆమె అన్న గోపి చదువు సాగిస్తుంటాడు. గోపి స్నేహితుడైన విజయ్ (శశి కుమార్) జ్యోతిని కట్న కానుకలు పుచ్చుకోకుండా వివాహం చేసుకుంటాడు. జ్యోతి పుట్టినిల్లు వదలి మెట్టినిల్లు చేరుతుంది. అక్కడ ఆమెను ఆమె భర్త సవతి తల్లి నానా హింసలు పెడుతుంది. ఆమె కర్మ కాలి భర్త చనిపోతాడు. అప్పటికి ఆమె గర్భవతి. మెట్టినింట్లో బాధలు భరించలేక పుట్టింటికి తిరిగి చేరుతుంది. అది అమ్మలేని పుట్టిల్లు; వదిన పెత్తనం చలాయిస్తూ వుంటుంది. ఆ వదిన (కిన్నెర) జ్యోతిని బాధిస్తుంది. మెట్టినింట, పుట్టినింట కూడా ఆదరణ పొందలేని జ్యోతి బావిలో పడి చనిపోతుంది.

కథను దర్శకుడు సాయి ప్రకాష్ పటుత్వంతో నడిపించాడు. కాని కథలో లోపాలు చాలా కనువిస్తున్నాయి. ఒంటరి స్త్రీ ఈనాటి సమాజంలో మనుగడ సాగించ లేదన్న విషయం ఒక సత్యంగా చూపబడింది. కాని ఇది అంగీకరించలేని సత్యం. ఒంటరి స్త్రీ ఈనాడు తన కాళ్ళ మీద తాను నిలబడేందుకు ఎన్నో వసతులున్నాయి. మెట్టినింట్లోను, అమ్మలేని పుట్టింట్లోను నిరాదరణకు గురైనంత మాత్రాన జ్యోతి ఒక పిరికి పంద వలె ఆత్మ హత్య చేసు కోనవసరం లేదు. ఆత్మ విశ్వాసంతో సమస్యలను ఎదుర్కొని ధైర్యంగా బ్రతుకు మార్గంలో నడిచినట్లు చూపివుంటే ఆత పిల్లలకు ఆదర్శంగా వుండేది.

అత్తలు కాని మరే యితర కుటుంబ సభ్యులు గాని స్త్రీలను హింసిస్తుంటే, వారి పై పోలీస్ స్టేషన్‌లో రిపోర్టు చెయ్యవచ్చు. సహాయం పొందొచ్చు. గుండె ధైర్యంతో జీవితం సాగించ వచ్చు. కాని జ్యోతి ధైర్యంతో కూడిన పనులేమీ చెయ్యకుండా, పిరికి పందలా బావిలో దూకి ఆత్మహత్య చేసుకుంటుంది. ఈనాటి సమాజంలో స్త్రీ ఎదుర్కొనే సమస్యల పరిష్కారానికి జ్యోతి వంటి స్త్రీలు కాదు కావలసింది, చైతన్య కెరటాలు కావాలి. జ్యోతి తనకూ ఇద్దరూ ఆడ పిల్లలు పుట్టినందుకు బాధ పడుతుంది. ఇది స్త్రీ జాతికే అవమానకరం.

ఇక కథా నాయకుడు విజయ్‌ను మొదట్లో ఆదర్శ వంతంగా చూపారు. కట్నం లేకుండా జ్యోతిని పెళ్ళాడటం, అతని సవతి తల్లికి యిష్టం లేక పోయినా ఎదిరించి వివాహ మాడడం వంటివి హీరో వ్యక్తిత్వాన్ని పెంచుతాయి. కాని

కొరవ 10 పేజీలో


స్త్రీల టానిక్
లోధ్ర
బాధారహిత ఆరోగ్యమును స్త్రీలకు 90 సంవత్సరములుగా ఇచ్చుచున్నది.
స్త్రీలకు కలుగు అకాల బహిష్టు, ముట్టుకుట్టు, ఋతురక్తం ఎక్కువ తక్కువగా పోవుట, నడుము నొప్పి, సంతానహీనత, గర్భకాలపు జబ్బులకు
ఉచిత వైద్య సలహా కొరకై ఈ ప్రక్క చిరునామాతో సంప్రదించండి



తయారుచేయువారు:
కేసరి కుటీరం (ప్రైవేట్) లిమిటెడ్
రాయపేట, మద్రాసు-600 014.
ఏజంట్లు: సీతారామ జనరల్ స్టోర్సు ఏజన్సీస్, విజయవాడ - 1 - సికింద్రాబాద్

# సంక్రాంతి సంబరాలు

మహిళామణుల మనస్సు దోచే సరిక్రొత్త డిజైన్ చీరలు, మగవారు మెచ్చే అందమైన డిజైన్ల షూటింగులు, షర్టింగులకు పెట్టింది పేరు

## "చందన"

చందన వస్త్రాలతో మీ యింటిల్లిపాదీ సుఖ సంతోషాలతో
సంక్రాంతి సంబరాలు జరుపుకోండి.

వస్త్రప్రేమికుల స్వర్గం
**చందన®**
**శారీ మందిర్**
లేడీస్ & జంట్స్ క్లాత్ షోరూం
పినాకినీ సూపర్ మార్కెట్ - G.T. రోడ్
నెల్లూరు

**కంచిపట్టు, సొసైటీ చీరల అతి పెద్ద షోరూం.**

అందరికీ అనువైన కంచి, ఆరణి, ధర్మవరం, గద్వాల్,
కొత్తకోట, వెంకటగిరి, పట్టు & ఫ్యాన్సీ చీరలు
పంజాబీ సూట్స్, డ్రెస్ మెటీరియల్స్
హోల్‌సేల్ రేట్లకే రిటైల్ అమ్మకం




# బాష్పాంజలి



నవమాల సుందరరామిరెడ్డి
మరణం: 29.12.95

## నవమాల సుందరరామరెడ్డి గారు

**29.12.95** తేదిన పరమపదించినారు. **8.1.96** తేదిన సోమవారం నెల్లూరులోని న్యూ మిలటరీ కాలనీ, దర్గామిట్ట, మా స్వగృహమునందు "పెద్దకర్మ" జరుగును.

మీరు భౌతికంగా మా మధ్య లేకపోయినా... మా హృదయాల్లో జీవిస్తూనే వున్నారు. మీ పవిత్ర ఆత్మకు శాంతి చేకూరాలని భగవంతుని ప్రార్థిస్తూ....

భార్య: నవమాల కృష్ణవేణమ్మ
కుమారులు: నవమాల డా. ప్రేమసాగర్ రెడ్డి, M.D., F.A.C.C. (U.S.A.)
నవమాల మదనమోహన్ రెడ్డి, M.A., LL.B. (U.S.A.)
నవమాల డా. విజయ భాస్కర్ రెడ్డి, M.B.B.S., (U.S.A.)
కుమార్తె: మల్లం ఉష
కోడళ్లు: నవమాల డా. శాంతిరెడ్డి, M.D., (U.S.A.)
నవమాల శైలజ (U.S.A.)
నవమాల డా. గీత, M.D., (U.S.A.)
అల్లుడు: మల్లం డా. హరినారాయణ రెడ్డి, M.D., (U.S.A.)
మరియు మనుమలు మనుమరాండ్రు

Santhi Ads

Edited, Printed and Published by N. Dolendra Prasad at Zaminryot Press. Offset Printing at Nayagara Paper Products (India) Limited, Nellore